కర్నూలు | నంద్యాల వార్త

13 డిసెంబరు, 2022 మంగళవారం పేజీలు 4

నంద్యాల్లో చినుకుపడితే చిత్తడిచిత్తడే..!

- వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం : మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్తః ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ పార్టీని తరిమికొట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు, నంద్యాల నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్ చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పట్టణ శివారులోని పొన్నాపురంలో నిర్వహించారు. వార్డుల్లో టిడిపి నేతలు, కార్యకర్తలు భూమాకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిమహిళా, ప్రతియువకుడు వార్డుల్లోని ప్రతివ్యక్తి వైసీపీ పాలనను తరిమికొడతామని పేర్కొన్నారు. ఈమూడున్నర సంవత్సరాల్లో నంద్యాల్లో వందసంవత్సరాల చరిత్ర గలిగిన పట్టణంలో చినుకుపడితే చిత్తడి చిత్తడిగా ఉండడంతో పాటు మూడున్నరసంవత్సరాల్లో ఏమాత్రం అభివృద్ధిచేయలేదని అరోపించారు. పట్టణంలో పారిశుద్ధ్య లోపంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. మున్సిపల్ పన్ను కట్టుతున్నప్పటికి చెత్తపన్ను వేసి ప్రజలపై భారం వేస్తున్నారన్నారు. రోడ్లపై మురుగునీరు ఎక్కడ పడితే అక్కడ ఉందన్నారు. టిడిపి ప్రభుత్వంలో దుల్హన్ పథకానికి నిధులు ఇస్తే ఈప్రభుత్వం నిబంధనలు పెట్టిందని అరోపించారు. విద్యుత్‌చార్జీలు, ఆర్టీసిచార్జీలు, నిత్యావసర ధరలు మూడురెట్టు పెంచి సామాన్యుని జీవితం దుర్భరంగామార్చిందన్నారు. పట్టణంలో టిడిపి చేపట్టిన అభివృద్ధి తప్ప శిల్పా హయాంలో ఏమాత్రం అభివృద్ధి లేదని అరోపించారు.ప్రజలను నిలువునా ముంచిన జగన్ సర్కార్‌ను ముంచేందుకు రోజులు దగ్గర పడ్డాయని 2024 ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాటసాని రామిరెడ్డి, ఖలీల్, వలి, నాగమద్దిలేటి, కమాల్‌తో పాటు టిడిపి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనారు.

దెబ్బకు ఠా.. నకిలీ ముద్రల ట్యాంపరింగ్ నిందిల అరెస్టు

: 19 నకిలీ సీల్స్, ఆర్ఎస్ఆర్ రికార్డులు, స్టాంప్ ప్యాడ్‌లను స్వాధీనం : జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

నంద్యాల క్రైం, డిసెంబరు 12, ప్రభాతవార్తః నకిలీ ముద్రలు తయారుచేసి ట్యాంపరింగ్ చేయు ముగ్గురు ముద్దాయిలు భూమినేని నాగేశ్వర్‌రావు, గడివేముల మండలం వండుట్ల గ్రామం గువ్వల వెంకటరమణ, పాణ్యం మండలం పిన్నాపురం. కొట్టం వెంకటరమణ సంజామల మండలం నొస్సం. పాణ్యం మండలం బలపనూరు మెట్ట జడ్పిహెచ్ స్కూల్ వద్ద అరెస్టు చేశారు. వారి నుంచి 19 నకిలీ సీల్స్, 01 ఆర్ఎస్ఆర్ రికార్డులు, 01 స్టాంప్ ప్యాడ్‌లను స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, పాణ్యం సిఐ వెంకటేశ్వర్లుతో కలిసి నిందితుల వివరాలను వెల్లడించారు. భూమని నాగేశ్వర్‌రావు, పెద్ద సుబ్బరాయుడు, గడివేముల మండలం తన గ్రామం దగ్గరలో ఉన్న పాణ్యం మండలంలోని పిన్నాపురం గ్రామం ఆగ్రామస్థుడైన కరిమద్దెల చిన్న సుబ్బయ్య, కరిమద్దెల నాగమ్మ నివాసం ఉండడం లేదని వారి పొలాలు చాల సంవత్సరాల నుంచి సాగుచేయడం లేదని అందుకు సదరు పొలాన్ని స్వాధీనం చేసుకోవాలని నకిలీ అధార్‌కార్డులతో సబ్‌రిజిష్టర్ అఫీసులో సరస్వతీ, యల్లప్ప, యల్లయ్య, మహానంది మండలం గోపవరం గ్రామం నిందితులు రిజిష్టర్ చేయించారు. పాణ్యం పోలీస్‌స్టేషన్‌లో భూమని నాగేశ్వ ర్‌రావు, మరికొందరు పైన కేసులు నమోదుచే శారు. ఈవిషయమై భూమన నాగేశ్వర్‌రావు, కరిమద్దెల చిన్నసుబ్బయ్య, రాముడు వారికి మధ్యన సివిల్‌కోర్టులో కేసు పెండింగ్ ఉంది. సదరు పొలం గురించి పెండింగ్‌లో ఉన్నందును రెవిన్యూ అధికారులు అన్‌లైన్ అడంగల్‌లో రెడ్ గుర్తులు పెట్టారు. అందుకు నాగేశ్వర్‌రావు దూరపు బంధువు వరుసకు బావమర్ది అయిన పాణ్యం మండలం ఎమ్మార్వో కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా అవుల శేషాద్రి సహాయం కోరారు. ఆర్ఎస్ఆర్ 1908 రిజిష్టర్‌లో వివాదంలో ఉన్న పొలం సర్వేనం.ఎదురుగా పూర్వికుల పేర్లు ఉంటే ఆ పొలం విషయంలో సివిల్‌కోర్టు నందు తీర్పుకు అనుకూలంగా వసు ందని చెప్పారన్నారు. పిన్నాపురం గ్రామ పొలిమేరల్లో తెలిపిన సర్వేనంబర్లలలో సుమారు 140 ఎకరాల పొలాలు సోలార్ కంపెనీ వారికి ఎకరా రూ.10 లక్షల చొప్పు ఇచ్చి కొంటున్నార న్నారు. సదరు సర్వేనం.లో పూర్వికుల పేర్లు ఉంటే సోలార్‌కంపెనీ నుంచి డబ్బులు వస్తాయని పన్నాగం పడ్డారు. నాగేశ్వర్‌రావు, గువ్వల వెంకటరమణ, కొట్టం వెంకటరమణలు ఆర్ఐ శేషాద్రి సహాయంతో శ్రీరామ్ కంపూ్యటర్ రబ్బర్‌స్టాంప్ వద్ద నకిలీ స్టాంపులు తయారు చేయించి తప్పుడు సర్వేనంబర్లు కనబరిచి సదరు పొలం మొత్తాన్ని కొట్టేయాలని మోసానికి పాల్పడినట్లు తెలిపారు. ఎ1 ముద్దాయిగా ఉన్న ఆర్ఐ శేషాద్రి పరారీలో ఉన్నారు. త్వరలో ఆర్ఐని ప్రత్యేక బృందాలను నియమించి అరెస్టుచేయడం జరుగుతుందని తెలిపారు. కేసు త్వరగతిన పూర్తిచేసిన ఎస్ఐ సుధాకర్‌రెడ్డి, సిబ్బందిని అభినందించారు.

ప్రజాఫిర్యాదులపై వెంటనే స్పందించండి..

- సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారించండి : జిల్లా కలెక్టరు

నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్తః స్పందన ద్వారా స్వీకరించిన ఫిర్యాదలను వెంటనే స్పందించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమాన్ని జేసి టి నిశాంతితోకలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత క్షేత్రస్థాయి పోటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్‌లోకి వెళ్లకుండా విత్‌ఇన్ ఎస్ఎల్ఎలోనే పరిష్కరించాలని ప్రతి దరఖాస్తుకు ప్రాపర్ ఎండార్స్‌మెంటు ఉండాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై పూర్తి స్థాయి దృష్టిసారించి గడువులోగ పూర్తిచేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు పెంపుదలపై సిడిపిఓలు, సూపర్‌వైజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలు, బాలింతలు, కిశోరబాలికల్లో రక్తహీనతను అధికమించేందుకు అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. వార్తపత్రికల్లో ప్రతిరోజు వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి ఏరోజుకారోజు యాక్షన్‌టెకెన్ రిపోర్టులతో పాటు రిజాయిండర్ పంపాలని అధికారులను కలెక్టరు అదేశించారు. పరిష్కారం వేదికలో కొన్ని వినతులు సంజామల మండలం కానాల గ్రామ నివాసి కుమార్‌నాథ్‌రెడ్డి వికలాంగుడి సర్టిఫిఎట్ పొగొట్టుకున్నానని డూప్లికేట్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. ఉయ్యలవాడ మండలం బొడెమ్మనూరు నివాసి శ్రీరాములు సర్వేనంబర్లల్లో 1, 5/3, 7, 35, 449/1, 625/1లో మాతండ్రిగారికి చెందిన భూములున్నాయని పాస్‌పుస్తకాలు పోయాయని రికార్డులు పరిశీలించి పాసుపుస్తకాలు మంజూరుచేయాలని కోరారు. నంద్యాల పట్టణం జగ్గజననీ నగర్ నివాసి వెంకటలక్ష్మమ్మ తన చేయి విరిగిందని తనకు వికలాంగ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. ఇంకా 215 మంది అర్జీదారులు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. వీటిని ఎండార్స్ చేస్తు పరిష్కరించాలని కలెక్టరు అదేశాలు జారీచేశారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, అన్నిశాఖల అధికారలు పాల్గొన్నారు.

రాబోయేదే వైకాపా ప్రభంజనం -ఎమ్మెల్యే శిల్పా

-గడపగడపలో ప్రజల విశేష స్పందన

-ప్రత్యేక్షంగా చూసి పరిష్కారానికై గడపగడప

వెలుగోడు, డిసెంబరు12, ప్రభాతవార్త : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అర్హత ప్రకారం చేరుతున్నాయని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు మరో సారి ప్రభంజనం అందిచనున్నారని శ్రీశైలనియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రేగడగూడూరు గ్రామంలో రెండో రోజు గడపగడప ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పాల్గొన్న కార్యక్రమం 66వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్ళి వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రతి గడపకు సంక్షేమ పథకాల రూపంలో ఎంత ప్రయోజనం కలిగిందో తెలుపు ఇంకా ఏవైన సమస్యలు ఉంటే చెప్పాలని ప్రజలను అయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడు ప్రజల మద్యలో ఉంటూ సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే గడపగడప వైకాపా ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి గడప వద్దకు చేరుకొని ఏవైన సమస్యలు ఉంటే అడిగి తెలుసుకొని దానికి సంబందించిన శాఖాధికారులకు పరిష్కరించమని అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అమానుల్లా, డీటీ శ్రీనివాసులు, ఏఓ సునీతా, అర్‌డబ్ల్యుఎస్ ఏఈ పక్కీరయ్య, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఈఓఆర్డీ వెంకటరెడ్డి, రేగడూగూడూరు సర్పంచ్ రిజియా, ఎంపీపీ లాలం రమేష్, వైకాపా మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, జయరామకృష్ణారెడ్డి, దుబ్బా జయరామిరెడ్డి, కుళాయిస్వామిరెడ్డి, దేశం శ్రీనివాసరెడ్డి, గఫార్, మస్తాన్, హఫీస్, మాభాషా, రామిరెడ్డి, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్, వెలుగోడు సింగిల్ విండో అధ్యక్షుడు వంగాల నాగేశ్వరరెడ్డి, బీసీ సంఘ రాష్ట్ర ప్రధానకార్యదర్శులు బోగోలు శివశంకర్ నాయుడు, వైకాపా ప్రధాన కార్యదర్శి కాసారపు రామోహన్‌రెడ్డి, వెలుగోడు పట్టణ అధ్యక్షులు ఇలియాస్, ఖాదర్‌వలి, వలి, గోవర్ధన్, మోతుకూరు వైకాపా నాయకులు సుధాకర్‌రెడ్డి, బోయరేవుల మాజీ సర్పంచ్ ముంతల విజయ భాస్కర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల పని తీరు మెరుగుపడాలి

: స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

కర్నూలు, డిసెంబర్ 12 ప్రభాతవార్త: ప్రజలకు సేవలందించేందుకు ప్రబుత్వం ఏర్పాటు చేసిన గ్రామ,వార్డ్ సచివాలయాల పని తీరు మెరుగుపడేలా తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత జిల్లా అధికారులు శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండలాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం లోనూ, సేవలను అందించడం లోనూ గ్రామ,వార్డ్ సచివాలయాలది కీలకమైన పాత్ర అని అన్నారు.. సచివాలయాల్లో పని చేసే ఉద్యోగులు మరింత మెరుగైన సేవలు అందించేలా ఆ ఉద్యోగులకు సంబంధించిన శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు, ఎంపిడివో లు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలన్నారు.. ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.. సచివాలయాలకు వచ్చే ప్రజలతో ఉద్యోగులు మర్యాద పూర్వకంగా సంభాషించాలన్నారు.. సచివా లయ ఉద్యోగులపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు.. వీఆర్వోల పై ఫిర్యాదులు వస్తున్నాయని, రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసీల్దార్ లదే నని కలెక్టర్ స్పష్టం చేశారు..అర్జీలు రీ ఓపెన్ అయితే కలెక్టరేట్ కు రావాలిస్పందన అర్జీలు రీ ఓపెన్ అయితే సంబంధిత శాఖ జిల్లా అధికారి, క్షేత్ర స్థాయి అధికారి తగిన నివేదికతో కలెక్టరేట్ కు వచ్చి జిల్లా రెవెన్యూ అధికారి ని కలవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.. ప్రస్తుతం 6 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయన్నారు.. కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కు సంబంధించి 4 సార్లు రీ ఓపెన్ అయిన దరఖాస్తు పై కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్ పై వెంటనే చర్య తీసుకుని నివేదిక ఇవ్వాలని మునిసిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు .గ్రామ, వార్డ్ సచివాలయ సిబ్బందిపై ఫిర్యాదులు చేసిన రెండు అర్జీలు రీ ఓపెన్ అయ్యాయని, వీటిపై సంబంధిత మునిసిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లు ఆయా సచివాల యాలకు వెళ్లి, అర్జీదారులను సచివాలయాలకు పిలిపించి మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..

సిబ్బంది క్రమశిక్షణతోనే ఆర్టీసి ముందంజ

- ఎమ్మెల్యే ఆర్థర్

నందికొట్కూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త: సిబ్బంది క్రమశిక్షణతోనే ఆర్టీసి లాభాల బాటలో ముందంజలో ఉంటుందని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. సోమవారం ఆర్టీసి డిపోలో నందికొట్కూరు నుండి కర్నూలుకు నూతనంగా ఏర్పాటు చేసిన బస్ సర్వీసును ఎమ్మెల్యే పూజలు చేసి బస్సును బస్టాండు వరకు నడిపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రయాణికుల మన్ననలు పొందాలంటే బస్సు సర్వీసులు నడపడంలో సమయపాలన, పరిశుభ్రత అత్యంత అవసరమని, సిబ్బంది సంయుక్తంగా పని చేసి డిపోను జిల్లాలో ప్రథమ స్థానంలో ఉంచాలని ఆయన తెలిపారు. డిపో మేనేజర్ నాగేశ్వరరావు డిపోలో బస్సుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. గత రెండు నెలల క్రితం భక్తులకు అనుకూలంగా ఉండేందుకు తిరుపతి సర్వీసును అలాగే ఇటీవలే నూతనంగా రెండు సర్వీసులను కూడ ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగేశ్వరరావు, రాష్ట్ర ఉర్దు అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, కౌన్సిలర్లు జాకీర్‌హుశ్శేన్, ధర్మారెడ్డి, ఆర్టీసి సి.ఐ.సరోజమ్మ, యం.యఫ్.ప్రమీలరాణి, సిబ్బంది వై.డి.ఆర్.స్వామి, గౌడు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనే సీఎం ధ్యేయం..

- ఆత్మీయ పలకరింపుల మధ్య కొనసాగిన ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పర్యటన..

- గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..

కోసిగి, డిసెంబరు 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజలకు పారదర్శక పాలన అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మేజరు గ్రామ పంచాయతీ పరిధిలోని 1వ సచివాలయం నందు గల పలు కాలనీలలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పర్యటించారు.. ముందుగా మాజీ సర్పంచ్ కేసీ ఎల్లయ్య ఇంటి వద్దకు చేరుకుని అక్కడ నుండి ప్రారంభిం చారు.. ఎంపీడివో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అధ్యక్షత నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్నలతో కలసి ఎంఎల్ఎ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి మరీ అడిగి తెలుసుకున్నారు..ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఇంటింటికి వెళ్తుండడంతో ప్రతి ఒక్కరు ఆత్మీయంగా పలకరించారు.. ముఖ్యంగా వయోవృద్ధులను చూసి ఎంఎల్ఎ దగ్గరకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తుండడంతో గడప గడపకు కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా మారింది.. తుఫాన్ వానను కూడా లెక్క చేయక జోరు వానలో ప్రతీ గడపకు వెళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో వారికి అందజేసిన పథకాలను, వాటి ద్వారా ప్రజలు పొందిన లబ్దిని వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా సీఎం కృషి చేస్తున్నాడని వివరిం చారు.. ఇంజనీర్లు యుగం ధర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, షేక్షావలి, వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఇల్లూరి ఆదినారాయణశెట్టి, మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు, యువనాయ కులు మఠం జగదీష్, నాడిగేని నాగరాజు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, రాజేష్, వార్డు బాధ్యులు ప్రవీణ్ కుమార్, సోఫీ, బుడగజంగాల అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు..

మాజీ సర్పంచ్ బడేసాబ్‌ను పరమర్శించిన ఎంఎల్ఎ:

మేజరు గ్రామ మాజీ సర్పంచ్ బడేసాబ్‌ను ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి పరమర్శించారు.. కోసిగి సర్పంచ్‌గా రెండుసార్లు పనిచేసిన బడేసాబ్‌ను ఇంటికి వెళ్లి ఎంఎల్ఎ పలకరిం చారు.. ఆరోగ్యం ఎలా ఉందని ఆరా తీసారు.. ఎంఎల్ ఎతో పాటు మండల ఇంచార్జీ మురళీ మోహన్ రడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మలు కూడా ఉన్నారు..

టీడీపీ శ్రేణులతో సమావేశం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

బనగానపల్లెరూరల్, డిసెంబర్12, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్తానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమం పై బనగానపల్లె మండల ఫేస్-2 కింద కొన్ని గ్రామాల బూత్‌మెంబర్లకు, మండల అధ్యక్షులకు అదే విధంగా తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రజలకు అండగా నిలవాలని,అదే విధంగా ప్రతి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను ఒక అర్జీ రూపంలో ప్రజల నుండి స్వీకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, మండల నాయకులు,బూత్ ఇన్‌చార్జ్‌లు,యూనిట్ ఇన్‌చార్జ్‌లు, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మాండస్ తుపాన్ వలన చేతికందిన పంటల నష్టం

- నాలుగు రోజులుగా ముసురుతో తడిసి ముద్దవుతున్న వడ్లు,మిరప

గోనెగండ్ల డిశంబరు 12 ప్రభాతవార్త మాండస్ తుఫాన్ ముసురు ముప్పు నాలుగు రోజుల నుండి రైతులకు నిద్ర పట్టడం లేదు.మండలంలో చేతికొచ్చిన పంటలు వరి మిరప వేరుశనగ మొక్కజోన్న మొదలగు పంటలను కోసి కుప్పలుగా కల్లాలలోనే వేసుకొని తార్పాలు కూడా తెరిచేందుకు వీలు లేకుండా మాండస్ తుఫాన్ మబ్బులు కముకున్నాయి.కుప్పలలో ఉన్న పంట లోపలే వేడి చేసి ఉడికించి కుల్లగోడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గోనెగండ్లకు చెందిన మేకల మునిస్వామి తాను వేసుకున్న నాలుగు ఎకరాల వరి పంట కు సుమారు రూ.80వేల ఖర్చు అయిందని. పెట్టుబడు పెరిగింది పంట దిగుబడి రాకపోవడంతో పాటు పండిన కొద్దిపాటి పంట మాండస్ తుఫాన్ ముప్పు వలన నాలుగు రోజులుగా తార్పాల కిందనే వడ్లు మగ్గుతున్నాయి.ఇలాగే మరో రెండు రోజులు ఉంటే పూర్తిగా మొలకలు వచ్చి నష్టపోతుమని రైతులు తెలిపారు.అలాగే రైతు కౌలుట్లయ్యనాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది మిరప పంట అధిక ధర పలుతుంది.పంట ఆశజనంకంగా ఉంటుందని రైతు వేలకు వేలు ఖర్చు పెడుతున్నామని అన్నారు.అయితే ఈతుఫాన్ వలన ముసురు ముచ్చుకొని మిరప పంటలకు అధిక తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని,అలాగే పూత,కాయలు రాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మరో రెండు రోజులు ఇలానే ఉంటే రైతులు పూర్తి పంట నష్టంపోతారని అన్నారు.

శ్రీమఠంలో ఘనంగా విష్ణు సహస్ర నామ పారాయణం

- పీఠాధిపతికి యతి రాష్ట్ర రత్న.. బిరుదు ప్రధానం

మంత్రాలయం, డిసెంబర్ 12, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో విష్ణు సహస్ర నామ పారాయణం కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పీఠాధిపతి ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.పెద్దసంఖ్యలో భక్తులు,గ్లోబల్ విష్ణు సహస్ర నామ సత్సంగ ఫెడరేషన్ సభ్యులు విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు.ఈ ఫెడరేషన్ సభ్యులు పీఠాధిపతికి యతి రాష్ట్ర రత్న బురుదును ప్రధానం చేసి గురువందన చేశారు.ఫెడరేషన్ వ్యవస్థాపకులు శ్రీ అరలుమల్లిగే పార్థసారథి రచించిన శ్రీ విష్ణు సహస్ర నామ అర్థాలు అనే పుస్తకాన్ని పీఠాధిపతి చేతులమీదుగా విడుదల చేశారు.అనంతరం భక్తులకు పీఠాధిపతి అనుగ్రహ సందేశం అందించారు.తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి ఫల,పుష్ప,మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.

రాజ్యాంగం ద్వారా లభించిన పదవులను మేం ఇచ్చామనడం సరికాదు

బేతంచెర్ల,డిసెంబర్12,ప్రభాతవార్త: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగం ద్వారా బీసీలకు రాజకీయ పదవులు లభిస్తే వాటిని కూడా మేం ఇచ్చామని వైసీపీ బీసీ నాయకులు చెప్పడం సరికాదని టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షులు చంద్ర సోమవారం అన్నారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీల పట్ల వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ఆ పార్టీలో ఉన్న బీసీ నాయకులకు కనిపించడంలేదా అని ఆయన ప్రశ్నించారు.టీడీపీలో బీసీ నాయకుల ఎదుగుదలను కించపరుస్తు మాట్లాడుతూ తగదన్నారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు లభించిన సర్పంచ్,ఎంపిటిసిలు,వార్డుమెంబర్లు,జెడ్పీటీసీ,జెడ్పీ చైర్మన్ తదితర పదవులను తమ పార్టీ ఇచ్చిందనడం ఆ నాయకుల అజ్ఞానానికి నిదర్శనమని ఆయన అన్నారు.బేతంచెర్ల పట్టణంలో వాల్మీకి భవనానికి 6సెంట్ల స్థలం ఇచ్చి రూ.3కోట్ల నిధులు ఇచ్చామని చెప్పడం తగదన్నారు.కేవలం ఆ ప్రాంత అభివృద్ధి కోసమే వాల్మీకి భవనాన్ని కేటాయించడంలేదా అని ఆయన ప్రశ్నించారు.మండలంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వాల్మీకుల పై ఎన్నో అక్రమ ఎస్సీ,ఎస్టీ కేసులు బనాయిస్తుంటే వైసీపీలో ఉన్న బీసీ నాయకులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన అన్నారు.ఆర్ బుక్కాపురం సర్పంచ్ పై ఎస్సీ,ఎస్టీ కేసుతోపాటు వివిధ సెక్షన్లలో అక్రమంగా కేసు బనాయిస్తే వైసీపీలోని వాల్మీకి నాయకులు ఎందుకు మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు.వైసీపీ పార్టీ కేవలం వాల్మీకులను ఇతర బీసీ కులాలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నది తెలుసుకోవాలని హితవు పలికారు.వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్గా ఉన్న స్థానిక వైసీపీ నాయకుడు ఇప్పటి వరకు ఎవరికి ఎలాంటి న్యాయం చేయలేదని విమర్శించారు.ఇకనైనా బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని చంద్ర హితవు పలికారు.

పనిచెబుతాం-యస్ఐ

కోవెలకుంట్ల,డిశంబరు 12,ప్రభాతవార్త : పచ్చగా ఉన్న పల్లెలో మీరు రెచ్చి పోతే మేము మా లాఠీలకు పని చెప్పక తప్పదని సంజామల యస్ఐ ప్రతాప్ హెచ్చరించారు.సోమవారము మండల పరిదిలో ఉన్న 79మంది రౌడీ షీటర్లకుయస్ఐ ప్రతాప్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈసందర్భముగా అయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతము పల్లెలు పచ్చగా ఉన్నాయని వాటికి ఏ మా త్రము విఘాతము కల్గించిన ఊరుకునేది లేదన్నారు. మీరు రెచ్చి పోయిన ప్రశాంతతకు భంగము కలిగిస్తే మా లాఠీలకు మీరే కల్పించినవారవుతారని హెచ్చరించారు. మీరు సత్ ప్రవర్థనతో మెలిగితే భవిషత్తులో రౌడీషీటు నుండి మీరు పేరు తొలగించడము జరుగుతుందని చెప్పారు. కాదు కూడదు మా పని మాది మీ పని మీదే అంటే మీ ఇష్టమని చెప్పారు. ముఖ్యగాం తగిదాలు, గొడవలోయతలదూర్చవద్దని భూతగాదాలు, సెటిల్‌మెంట్లు,లా అండ్‌అర్డర్ సమస్యలు సమస్యలు తీసుకురావద్దని హెచ్చరించారు.

ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు వేతనాలను తక్షణమే చెల్లించాలి

బనగానపల్లె,డిసెంబర్12,ప్రభాతవార్త: ఉద్యోగ,ఉపాధ్యా,పెన్షనర్లకు నవంబర్ నెల వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సోమవారం కర్నూలు నగరంలోని కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం వద్ద ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు,పెన్షనర్లకు నవంబర్ నెల వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతనాలతోపాటు పెండింగ్ బకాయిలను కూడా చెల్లించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయరాజు,కర్నూలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందరం,కర్నూలు జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.కమలాకర్‌రావు,నంద్యాల జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి మరియు ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమ నాయకుడు డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించండి

బనగానపల్లె,డిసెంబర్12,ప్రభాతవార్త: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బనగానపల్లె నియోజకవర్గ కేంద్రంలో మార్చిలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని బనగానపల్లె పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థల వద్దకు వెళ్లి ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి యువజన సమైఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పూజారి ఎర్రిస్వామి,ఏఐఎస్ఎఫ్ నాయకులు శీలన్న,రవి,బాబు,అజయ్,తారక్,మనోజ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవో నంబర్ 53ను రద్దు చేయాలి

ఆదోనిటౌన్, డిశంబర్12, ప్రభాతవార్త ; 53 జీవోను ప్రభుత్వం రద్దు చేయాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాల భరత్‌రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదాసి కురుబ, మాదారి కురువ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేరని, బెళగంలో మాత్రమే ఉన్నారన్నారు. మాదాసి కురుబ, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎంపీ గోరంట్ల మాధవ్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, ఎస్సీ సర్టిఫికెట్‌లో మాదారి కురుబ, మాదాసి కురువలను రద్దు పరచాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మాల నరసింహులు, సీనియర్ నాయకులు మాల తిమ్మయ్య పాల్గొన్నారు.

భారీగా అక్రమ మద్యం పట్టివేత

దేవనకొండ డిసెంబర్12 ప్రభాతవార్త: : కర్ణాటక మద్యం బాక్సులు తరలిస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న దేవనకొండ ఎస్ఐ భూపాలుడు ఆధ్వర్యంలో ఆరుమంది వ్యక్తుల నుండి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమ కర్ణాటక బాక్సుల నందు 90ఎంఎల్ కు సంబంధించి దాదాపు 1632 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ నిమిత్తం పత్తికొండ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలిచినట్లు తెలిపారు. అంతేకాకుండా అక్రమ రవాణలో ఇంకా ఎవరెవరూ ఉన్నారు అనే విషయాలు పూర్తి స్థాయిలో తెలుసుకొని వారిని కూడ పట్టుకొని వారిపై కూడ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమంగా అధికారుల ఆదేశాలు తుంగలో తోక్కి బెల్టుషాపులు నిర్వహించినా, అక్రమ మద్యం రవాణ చేసినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే దేవనకొండ మండలంలో ఎవరైనా అక్రమ మద్యం రవాణ చేస్తున్నా, బెల్టుషాపులు నిర్వహించే వారి సమాచారం పోలీసులకు తెలియచేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో పోలీసులు చిన్నయ్య, పకిరప్ప, మహేష్, దస్తగిరి, కుమార్‌రాజ్, తిమ్మన్న, శ్రీనివాసులు, వెంకట శివుడు పాల్గొన్నారు.

ఆదర్శపాఠశాలలో సైన్స్‌ఫేర్

మహానంది, డిసెంబరు 12, ప్రభాతవార్తః మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో సైన్స్‌ఫేర్ పోటీ కార్యక్రమాలు పాఠశాల హెచ్ఎం లక్ష్మణరావు అధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల ఎంఇఓ రామసుబ్బయ్య, ఎంపిడిఓ శివనాగజ్యోతి, జడ్పీటిసి మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఆదర్శ పాఠశాలలో మండలస్థాయి సైన్స్‌ఫేర్ కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా నోబెల్ గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు, ప్రయోగాలు వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అధునిక సంస్కరణల వైపు దృష్టిని కేంద్రికరించాలని ఎంఇఓ రామసుబ్బయ్య అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం నారాయణ,ఆదర్శపాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డిప్యూటేషన్లు వెంటనే రద్దుచేయాలి

–బదిలీల ప్రక్రియలో లొసుగులు తొలగించాలి : ఎస్టీయు

నంద్యాల హాస్పటల్, డిసెంబరు 12, ప్రభాతవార్తః ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను నేటి నుంచి ప్రారంభించిందని మరో పక్క ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పేరుతో ఒక మండలం నుంచి మరోక మండలానికి కేటాయిస్తు ఉత్తర్వులు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు పేర్కొన్నారు.సోమవారం ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి అజాంబేగ్, మౌలాలి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ ప్రారంభించిందని, డిప్యూటేషన్లు రద్దుచేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల జీతాలు, పెన్షనర్ల విషయంలో 12వ తేది వచ్చినప్పటికి ఇంతవరకువారికి చెల్లించకపోవడం దారుణమన్నారు. ప్రభుత వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ట్రెజరీ కార్యాలయాల ముందు మెరుపు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. బదిలీప్రక్రియలో ఉన్న లొసగులను తొలగించాలని వారుకోరారు. సమావేశంలో సుబ్బయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

– భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి ; ఎంఈఓ రామకృష్ణుడు

గడివేముల, డిశంబర్12, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠవలలో సోమవారంనాడు మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు హాజరై రిబ్బన్ కట్ చేసి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. మండలంలోని పాఠవలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి భావిభారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రదర్శనలో విద్యార్థులు ఎవరు కూడా అధైర్యపడకుండా కసితో, మంచి ఆలోచనలతో ప్రాజెక్టులు చేసి భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ, స్వర్ణకుమారి, షాహిదా, ఖాదర్‌బాషా, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాండూస్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి

బనగానపల్లె,డిసెంబర్12,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని సంజామల మండలంలోని వివిధ గ్రామాలలో మాండూస్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఏవో సుధాకర్‌రెడ్డి రైతులకు భరోసా కల్పించారు.అదే విధంగా తడిసిన పంట ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ క్రాఫ్ నమోదు ద్వారా నష్టపరిహారాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పంట పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నివేదికలు తయారుచేస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండు పరిధిలో ఖాళీ స్థలాలు అద్దెకిస్తాం

– ఆర్టీసీ డిపో మేనేజర్ ఎండీ రఫీక్

ఆదోనిలీగల్, డిశంబర్12, ప్రభాతవార్త ; ఆదోని ఆర్టీసీ డిపో పరిధిలోని ఆదోని, ఆలూరు ఆర్‌టీసీ బస్టాండుల పరిధిలోని ఖాళీ స్థలాలను లీజుకు ఇస్తున్నట్లు డిపో మేనేజర్ మహ్మద్‌రఫీక్ తెలిపారు. సోమవారం ఆయన ఆర్‌టీసీ డిపో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆదోని ఆర్‌టీసీ డిపో పరిదిలో 1.30 ఎకరాలు, ఆలూరు, ఆర్‌టీసీ బస్టాండు పరిధిలో 2 ఎకరాల 67 సెంట్లు స్థలాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆర్‌టీసీ యాజమాన్యం ఆ స్థలాలను 15 సంవత్సరాలు పాటు లీజుకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విషయంపై ఈనెల 13వ తేదీన మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటకు అవగాహన సదస్సు ఉంటుందన్నారు. ఔత్సాహికవంతులైన వ్యాపారస్థులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా కడప సీ అండ్ఓ ఆర్ఎం, సీటీయూ తదితరులు హాజరవుతున్నట్లు చెపాపఱు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తడి పొడి చెత్త పై ప్రజలకు అవగాహన

ఆదోనిలీగల్, డిశంబర్12, ప్రభాతవార్త ; స్థానిక నిజాముద్దీన్ కాలనీ ఏరియాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ అవగాహన కార్యక్రమంలో మొదటిరోజులో భాగంగా సోమవారం కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త హానీకర చెత్తను ఎలా వేరుచేయాలో ప్రజలకు వివరించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

మాదక ద్రవ్యాల సరఫరాను అరికట్టాలి

మంత్రాలయం,డిసెంబర్ 12,ప్రభాతవార్త: రాష్ట్రంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న మాదక ద్రవ్యాల సరఫరాను అరికట్టాలని టిడిపి తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మాదక ద్రవ్యాల సరఫరాను అరికట్టాలని కోరుతూ మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజుకు వినతిపత్ర ం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రం నుండి ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు గంజాయి,హెరాయిన్ తదితర మాదక ద్రవ్యాలు తరలి వెళుతున్నట్లు తెలిపారు.ముఖ్యంగా నిరుద్యోగ యువత,భవిష్యత్తుపై నిరాశకు లోనై మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాలకు బానిసలై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాల వ్యాపారం చేసే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని కోరారు.వీరివెంట పన్నగ నాగసేన,విజయరామిరెడ్డి,సాయికుమార్‌రెడ్డి,చిదానంద,యోబు,తిక్కస్వామి గౌడు,లక్ష్మయ్య,రవి, నాగరాజు,శివ తదితరులు ఉన్నారు.

క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ పై ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు ప్రారంభం

బేతంచెర్ల,డిసెంబర్12,ప్రభాతవార్త: క్లాస్ రూమ్‌ల్లో ఉపాధ్యాయులు అబ్జర్వ్ చేయాల్సిన 30 అంశాల పై సోమవారం స్థానిక సెయింట్ఆన్స్ స్కూల్‌ల్లో సోమవారం ఎంఈవో సోమశేఖర్ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ప్రారంభించారు.తొమ్మిది రోజులపాటు జరిగే ఈ శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయుల్లో సామర్థ్యాలను మెరుగుపరచడంతోపాటు విద్యార్థులకు సులభరీతిలో బోధన చేసే విధానాల పై శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని ఎంఈవో అన్నారు.క్లాస్ రూముల్లో విద్యార్థుల 30 రకాల ప్రవర్తన పై ఉపాధ్యాయులు ఎలా అబ్జర్వు చేయాలి అన్న వాటి పై శిక్షణ తరగతుల్లో వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కోర్సు డైరెక్టర్ యూనుస్ బాషా,స్పెషల్ ట్రైనర్లు మధుశేఖర్,శివరాములు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ శిక్షణ తరగతులు తొమ్మిది రోజులపాటు కొనసాగనున్నట్లు ఎంఈవో తెలియజేశారు.

వైకాపా ప్రభుత్వంలో తీవ్ర అవస్థలు పడుతున్న పేదలు

వెల్దుర్తి,డిసెంబర్12,ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వంలో నిరుపేద ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి సోమవారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రానున్నది తెదేపా ప్రభుత్వం అప్పటిదాకా ఓపిక పట్టండి అని ప్రజలకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బలరాంగౌడ్ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ప్రభుత్వం ఏర్పాడ్డాక ఇచ్చిన ఫించన్లు ఇప్పుడు నిబంధనల పేరుతో తొలగించడం విచారకరమన్నారు.రేషన్‌కార్డులు సైతం చాలా మందికి తొలగించారన్నారు.రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు.వైసిపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు.అదేవిధంగా గుంటుపల్లి గ్రామంలో ఈదుల వెంకటరాముడు,రాజశేఖర్,కలుగోట్లలో రామక్రిష్ణతో పాటు ఇతర గ్రామాల్లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి,వీరభద్రుడు,మాజీ జడ్పీటిసి ఐజయ్య,మెకానిక్ నారాయణగౌడ్,రామచంద్రనాయుడు,యం.బజారు,చిన్నగోపాల్‌గౌడ్,సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధిక వర్షాలతో 10,778 హెక్టార్లలో పంట నష్టం

నంద్యాల విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్తః మాండూస్ తుఫాన్ వల్ల గత మూడు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు జిల్లాలోని 167 గ్రామాల్లో 10,778 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఆళ్లగడ్డ, చాగలమర్రి, రుద్రవరం,గోస్పాడు, శిరివెళ్ల మండలాల్లో 1663 హెక్టార్లలో వరి పంట, 881 హెక్టార్లల్లో కందిపంట, పత్తి, జొన్నపంట కలిపి మొత్తం 4,297 హెక్టార్లలలో కోవెలకుంట్ల నియోజకవర్గంలోని కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యలవాడ మండలాల్లో 56 గ్రామాల్లో 2927 హెక్టార్ల పంట, నందికోట్కూరు నియోజకవర్గంలో పగిడ్యాల, నందికోట్కూరు, జూపాడు బంగ్లా మండలాల్లోని 15 గ్రామాల్లో 1025 హెక్టార్లు, నంద్యాల నియోజకవర్గ పరిధిలోని బండిఆత్మకూరు, మహానంది, పాణ్యం, బనగానపల్లె, నంద్యాల, గడివేముల మండలాల్లో 62 గ్రామాల్లో 2399 హెక్టార్లలో, ఆత్మకూరు నియోజకవర్గంలోని వెలుగోడు మండలంలో 3 గ్రామాల్లో 70 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా వేశారు. ఈపంట నష్టం నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. పంటలలో వర్షపునీరు నిలబడినప్పుడు నీటికాల్వ పూర్తిగా తీసివేయాలి, వరిపంట కోతదశలో ఉన్నందున మొలకలు రావడానికి అవకాశం ఉందని అలా రాకుండా ఉండడానికి 5శాతం ఉప్పు ద్రవణాన్ని పిచికారి చేయాలన్నారు. రైతులు పంటలతో అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

శ్రీ మద్ధిలేటి స్వామి రూ.87.52లక్షల ఆదాయం

బేతంచెర్ల,డిసెంబర్12,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్ధిలేటి లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు ద్వారా రూ.87,52,435ల ఆదాయం చేకూరినట్లు చైర్మన్ బి.సీతారామచంద్రుడు,ఈవో పాండురంగారెడ్డి సోమవారం తెలిపారు.దేవస్థానంలోని హుండీలను దేవాదాయ శాఖ తనిఖీ అధికారి శ్రీనివాసరెడ్డి,పాలక మండలి సమక్షంలో హుండీలను లెకి ్కంచారు.172రోజులుగా స్వామిఅమ్మవార్లకు భక్తులు సమర్పించిన కానుకల రూపంలో ఈ నగదు చేకూరినట్లు వారు తెలిపారు.నగదుతోపాటు 37తులాల బంగారం,4.200కేజిల వెండి వచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు లక్ష్మీనాయుడు,ఆర్ రామచంద్రుడు,సుశీల, రామసుబ్బమ్మ ,తిమ్మారెడ్డి,లక్ష్మీదేవి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాండుస్ బాదితులను ప్రభుత్వం అదుకుంటుంది-ఎఓ

సంజామల(కోవెలకుంట్ల)డిశంబరు 12,ప్రభాతవార్త :

మాండుస్ తుఎఫాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం అదుకుంటుందని సంజామల మ ండల ఎఒ సుదాకరరెడ్డి చెప్పారుప గత నాల్గు రోజులుగా మాండుస్ తుఫాను వల్ల చాలా చోట్ల పంటకు నష్టము జరిగిందని రైతులు లబోదిబో అంటున్నారు.ఈతరుణంలో జిల్లా కలెక్టరు మనజీరు జిలానీ పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించాలని అదేశాలు జారీ చేశారు. దీనితో సంజామల మండలంలో ఎఒ సుదాకరరెడ్డి వెంటనే గ్రామాల్లో రైతులు సాగు చేసిన వివిద పంటటను పరిశీలించారు. ముఖ్యంగా జొన్న, మొక్కజొన్న,పత్తి, కంది.శనగ పంటలను పరిశీలించారుజ. ఈసందర్భముగా అయన రైతులతో మాట్లాడుతలూ రైతులు ఎవరు అందోళన పడవద్దని మాండుస్ వల్ల పంటలు దెబ ఓబతిన్న వారిని ప్రభుత్వం అందుకుంటుందని చెప్పారు.

'కిశోర బాలికలు అప్రమత్తంగా వుండాలి'

సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శ్రీవాణి

కొలిమిగుండ్ల, డిసెంబరు 12, ప్రభాతవార్త : వయసు రిత్యా శరీరంలో వచ్చే శారీరిక మార్పులు, మానసిక ఆలోచనల పట్ల కిశోర వయసు బాలికలు అప్రమత్తంగా ఉండటంతో పాటు, అవగాహన కలిగి వుండాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్ శ్రీవాణి పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని కస్తూరిభా బాలికల పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, నైతిక విలువలు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, దిశయాప్ తదితర అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశం శాస్త్ర సాంకేతికత రంగాల్లో మొదటిస్థానంలో ఉండాలి ; జెడ్పీటీసీ

సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రముఖులు

మిడుతూరు, డిశంబర్12, ప్రభాతవార్త ; మండలకేంద్రమైన మిడుతూరులోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన మండలస్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన క్షేత్రాన్ని జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఎంఈఓ మౌలాలి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సలీంలు జ్యోతి ప్రజ్వలన చేశారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించాలని విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగి శాస్త్ర వైజ్ఞానిక రంగాల్లో మొదటిస్థానంలో ఉండాలని సూచించారు. ఈ ప్రదర్శనలో మండలంలోని అన్ని పాఠశాలల నుంచి 46 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిరాజుద్దీన్, ఎంపీడీఓ జీఎంఎస్‌రెడ్డి, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడి భవిష్యత్ పాడు చేసుకోవద్దు ; ఎస్ఐ

ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ

మిడుతూరు, డిశంబర్12, ప్రభాతవార్త ; మండలంలోని వీపనగండ్ల గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన ఇరు సామాజికవర్గాల వారిపై సోమవారం బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ మారుతిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇరువర్గాలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమావేశపరిచి ఎస్ఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. చిన్న విషయాలను పెద్దదిగా చేసుకుని మనస్పర్థలు పెంచుకొని మంచి భవిష్యత్‌ను నాశనం చేసుకోరాదన్నారు. మనసులో కక్ష్యలు పెంచుకుంటే నష్టపోయేది మీరేనని, డిపార్ట్‌మెంట్ చూస్తూ ఊరుకోదని, చట్టపరంగా తన పనితాను చేసుకుపోతుందని ఎస్ఐ హెచ్చరించారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి

బండిఆత్మకూరు, డిసెంబరు 12, ప్రభాతవార్తః బండిఆత్మకూరు మండలంలోని పెద్దదేవులాపురం గ్రామంలో సర్పంచ్ పెద్దినేని పెద్దన్నతో కలిసి సోమవారం రైతుల సమక్షంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి స్వాతి ఈసందర్భంగా మాట్లాడుతూ 400 ఎకరాల వరి ధాన్యం కలాల్లో నిల్వ ఉంచారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ధాన్యం తడిసిందని తెలిపారు. 900 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఇఓ సునంద, విఎఎ సుహాషిని, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ పాఠశాలలో సైన్స్‌ఫేర్ కార్యక్రమం

బండిఆత్మకూరు, డిసెంబరు 12, ప్రభాతవార్తః బండిఆత్మకూరు మండలంలో జడ్పీహెచ్ పాఠశాల నందు సైన్స్‌ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లోని విద్యార్థులు వివిధ టీమ్స్‌లలో 45 ప్రాజెక్టులపై పాలుపంచుకున్నారు. సైన్స్‌ఫేర్ కార్యక్రమాలతో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయవచ్చని ఎంఇఓ కరిముల్లా పేర్కొన్నారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ సైన్స్‌ఫేర్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో దోహదపడుతున్నాయని విద్యార్థిని దశ నుంచే పరిశోధనల పట్ల ఆసక్తి కలిగించడం దా్వరా భవిష్యత్తులో వారు ఉన్నతస్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు దేరెడ్డి సంజీవరెడ్డి, సర్పంచ్ సంధ్య, హైస్కూల్ హెచ్ఎం మాధురి, లెక్చరర్‌లు బాష, శివకుమార్, శ్యామల కుమారి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణకొట్కూరు పి.హెచ్.సి.ని తనిఖీ చేసిన యం.పి.పి.

- సచివాలయ సిబ్బంది గైర్హాజర్‌పై అసంతృప్తి

నందికొట్కూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామ సచివాలయాలను మండల పరిషత్ అధ్యక్షులు బి.మురళీక్రిష్ణారెడ్డి సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. పి.హెచ్.సి.లో అటెండెన్స్ రిజిష్టర్ మరియు రికార్డులను పరిశీలించారు. 10 గంటలైన సిబ్బంది రాకపోవడంతో ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తు వైద్యులు సమయపాలన పాటించక ఇష్టాను సారంగా వచ్చి వెళ్ళడం సరి అయింది కాదని దాదాపు 14 మంది సిబ్బంది ఉండగా అందులో నామమాత్రంగా ఒక్కరు హాజరు కావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలు కావడం వలన ప్రజలు ఉదయం వైద్యశాలకు వస్తారని అయితే వైద్యులు సమయపాలన పాటించడంలేదనే ఆరోపణలు వస్తున్నాయని, కనీసం పనిచేసే సమయం బోర్డు కూడ పెట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యశాలలను మెరుగు పరిచేందుకు ఎంతో ఖర్చు చేస్తున్నదని సిబ్బంది నిర్లక్ష్యం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పి.హెచ్.సి. మెడికల్ ఆఫీసర్ డా.సుబ్రమణ్యం ఎఫ్.పి.సి. కార్యక్రమంలో భాగంగా నాగటూరు

అటెండెన్స్ రిజిష్టర్ పరిశీలిస్తున్న యం.పి.పి

వెళ్ళినట్లుగా సిబ్బంది యం.పి.పి.కి తెలిపారు. అనంతరం స్తానిక 1,2, సచివాలయాలను యం.పి.పి. తనిఖీ చేసి రిజిష్టర్లను పరిశీలించారు. అక్కడ కూడ సచివాలయ సిబ్బంది హాజరు కాకపోవడంతో ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు సత్వరమే సేవలు అంధించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలు కల్పించారని కాని దానిని సబ్బంది సద్వినియోగం చేయడంలేదని సమయపాలన పాటించక ఇష్టారాజ్యంగా వ్యవహారించడంపై ఉన్నతాధికారులకు వివరిస్తామని ఆయన తెలిపారు.

తుఫాన్‌వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి

కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నానిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్తః జిల్లాలో మాండూస్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మినవారిపై పిడియాక్టు నమోదుచేయాలని సిపిఐ రైతు సంఘం డిమాండ్ చేసింది. సోమవారం రైతు సంఘం జిల్లా రైతు సమితి అధ్వర్యంలో కార్యదర్శి సోమన్న, సిపిఐ జిల్లాకార్యదర్శి రంగనాయుడు, జిల్లా నాయకులు నారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్ధిన్, కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు అధ్వర్యంలో ఓవర్‌బ్రిడ్జి నుంచి రైతులతో భారీగా ర్యాలీనిర్వహించి కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. వ్యవసాయ జిల్లా అధికారి మోహన్‌రావుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ ఉల్లిరైతులు ఎకరాకు రూ.60లు పెట్టుబడి పెట్టారని నష్టపరిహారం ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మినవారిపై పిడియాక్టు అమలుచేయాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అరోపించారు. నకిలీ విత్తనాలను అరికట్టెందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. తుఫాన్ ప్రభావం వల్ల డోన్, ప్యాపిలి, బేతంచెర్ల, పాణ్యం మండలాల్లో ఉల్లి, మిరప, శెనగ, వరి, పత్తి కంది లాంటి పంటలు పూర్తిగా నష్టపోయారిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ కార్యదర్శి నాగ రాముడు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, సురేష్,ప్రతాప్, సిపిఐ నాయకులు భూమని శ్రీనివాసులు, గోకారి, జిలాని బాష, కలాం బాష, సుబ్బయ్య, సుధాకర్, విజేయుడు, రవి, మాదవయ్య, రమేష్, కరీమ్, వెంకటేశ్వర్లు, రాజు, మాబాష, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌తో పంటను దున్నేశారు

-న్యాయం చేయండని ఎస్పీకి ఫిర్యాదు

నంద్యాల క్రైం, డిసెంబరు 12, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో 60 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన స్పందనకు అపూర్వస్పందన లభిస్తుందని తెలిపారు. వెల్పనూరు గ్రామంలో 298-1ఎలో 2.20 పొలాన్ని కౌలుకుతీసుకొని మినుముపంట వేశానని దానిని భాగ్యలక్ష్మీ మధుబాబు, బుడ్డమ్మ ఈశ్వర్ మరికొంత మంది ఎపీ21టిటి 5416 నంబరు గల ట్రాక్టరుతో మినుముపంటను దున్ని నాశనం చేశారని న్యాయం చేయండని బ్రహ్మణపల్లెకు చెందిన అన్నపురెడ్డి వెంకటసుబ్బమ్మలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఉద్యోగం ఇప్పిస్తామని రూ.40 లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు అడిగితే ఇవ్వకుండా భయ బ్రాంతులకు గురిచేస్తున్నారని నన్ను మోసం చేశారని నందికోట్కూరుకు చెందిన రవికుమార్ ఫిర్యాదు చేశారు. స్పందనలో సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య అస్తితగాదాలు, కుటుంబాల కలహాలు, అత్తారింటి వేధింపుల ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కారం

స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న ఎస్పీ

చూపాలని ఎస్పీ అదేశాలు జారీచేశారు. స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చి ఫిర్యాదుదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారంచేయడమే పోలీస్‌స్పందన కార్యక్రమం చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ రామాంజి నాయక్, టౌన్ డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డిలు ఉన్నారు.

చట్టాల పై అవగాహన సదస్సు

బనగానపల్లెరూరల్, డిసెంబర్12, ప్రభాతవార్తః బనగానపల్లె పట్టణంలోని స్థానిక కస్తుర్బా పాఠశాల నందు సోమవారం దిశ,ఫోక్సో చట్టాల పై అమరావతి ముస్లిం మహిళా అసోసియేషన్ అధ్యక్షురాలు షేక్ రజియా అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె పట్టణ ఎస్ఐ పి.రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మరియు బాలికల పై జరుగుతున్న లైంగిక వేధింపులకు నివారణ అంశం గురించి దిశ చట్టం మరియు ఫోక్సో చట్టాల పైన విద్యార్థినిలకు అవగాహన సదస్సును నిర్వహించండం జరిగిందన్నారు. అదే విధంగా సమాజంలో మహిళల పై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక మహిళ తనంతట తానే ధైర్యవంతురాలుగా ఉండి ఎవరైతే మన పై దాడికి ప్రయత్నం చేస్తారో అలాంటి వారి పై ఒక వీర మహిళగా ఎదుర్కొవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కంజ్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కోడి నాగేష్ బాబు, కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి, హ్యుమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ బి.నాగస్వామి మరియు నంద్యాల జిల్లా కార్యదర్శి షాషావలి, కళాశాల ప్రిన్సిపాల్ రేణుకాదేవితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు. డిసెంబర్12 ప్రభాతవార్త: రజకుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకొవాలని ఏపి రజక వృత్తి దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు హనుమంతు, గురుశేఖర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియూ కార్యాలయం నందు రజకుల సమస్యలు ప్రభుత్వ విధానాలను అనే అంశంపై కరపత్రాలు విడుదల చేశారు. ఈసంధ్భరంగా వారు మాట్లాడుతూ ఆగ్రవర్ణ కులాలకు చెందిన వారు రజకుల ఇనామ్ భూమలపై కన్నుపడి వాటిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలాగే దోబి షూట్ స్థలాలను రియల్ ఏస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని అక్రమంగా సంపాదిస్తున్నారని, కావున జీవో నంబర్ 363 ప్రకారం దోబీ షూట్ స్థలాలలను, చెరువులను, కుంటలను రజక వృత్తి దారులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఈరన్న, యల్లప్ప, ఉరుకుందు, వీరేష్, రంగస్వామి, వీరభద్రలు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తే కేసులు నమోదు చేస్తాం ; సెబ్ సీఐ హరికిష్ణ

ఆదోనిటౌన్, డిశంబర్08, ప్రభాతవార్త ; అక్రమంగా కర్ణాటక మద్యం తరలించినా, కలిగి ఉన్నా కేసులు నమోదు చేస్తామని సెబ్ సీఐ హరికిష్ణ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం సెబ్ అధికారులు ఇస్వీ రైల్వే బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపడుతుండగా మునింద్రమ్మ, లక్ష్మి, నరసమ్మ అనే మహిళలు మొత్తం 90 ఓసీ డీలక్స్ విస్కీ మద్యం ప్యాకెట్లు తీసుకొస్తుండగా అదుపులోకి తీసుకన్నట్లు చెప్పారు. అలాగే మదిరె క్రాస్ రోడ్డు వద్ద రాము, నరసప్ప అనే ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్‌పై 384 కర్ణాటక మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిపై ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది సోమేష్, రోహణకుమార్ పాల్గొన్నారు.

2వ వార్డులో పర్యటించిన మున్సిపల్ అధికారులు

నందికొట్కూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త: పట్టణంలోని 2వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కారించేందుకు సోమవారం మున్సిపల్ డి.ఇ.నాయబ్‌రసూల్ కౌన్సిలర్ జాకీర్‌హుశ్శేన్ పర్యటించారు. వార్డులో డ్రైనేజీలు, సి.సి.రోడ్లు, అలాగే కమేలా గురించి స్తానికులతో చర్చించారు. త్వరలోనే అభివృద్ధి పనులు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.భానుప్రతాప్, వైకాపా పట్టణ నాయకులు, స్తానికులు పాల్గొన్నారు.

ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులను

సర్దుబాటు చేయవద్దు

--డిఇఓకు వెల్దుర్తి విద్యార్థుల తల్లితండ్రుల వినతిపత్రం

వెల్దుర్తి, డిసెంబర్12, ప్రభాతవార్త : వెల్దుర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న గణితం, ఫిజికల్ సైన్స్, ఎన్‌సిసి ట్రూప్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చిన ఉపాధ్యాయుడు, గణితం ఉపాధ్యాయినీని వర్క్ అడ్‌జస్ట్ కింద చేసినట్లయితే ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేరని విద్యార్థుల తల్లితండ్రులు జిల్లా విద్యాశాఖాధికారికి మొరపెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామసర్పంచ్ ముత్యాల శైలజ, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, పేరెంట్స్ కమిటీ, విద్యార్థుల తల్లితండ్రులమంతా కలిసి డిఇఓకు విన్నవించు విషయం ఏమనగా వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాలలో ఆగస్టు 31 నాటికి 632 మంది విద్యార్థులు తెలుగు మీడియంలో 282, ఇంగ్లీష్ మీడియం 350 మంది 13 సెక్షన్లతో విద్యాసంవత్సరం జరుగుతుందన్నారు. మా పాఠశాలలో ఉన్న 4 గణితం పోస్టుల్లో ఒకరు లాస్ అప్పేలో లీవ్‌లో వెళ్లారు. ఉన్న ముగ్గురు 32 పీరియడ్లతో 13 సెక్షన్లలో విద్యార్థులకు బోధిస్తూ పనిచేస్తున్నారు. వీరిని మా పిల్లల మీద దయతోవర్క్‌అడ్‌జస్టుచేయవద్దని కోరుతున్నామన్నారు.

బయో మందులు దుకాణం సీజ్

ఆదోనిటౌన్, డిశంబర్12, ప్రభాతవార్త ; మండలం లోని పెసలబండ గ్రామంలో సి.హెచ్.వెకంటరావు నివాసంలో అనుమతులు లేని బయో ఉత్పత్తులు మందులు అమ్ముతున్నారని సమచారం రావడంతో సోమవారం ఆదోని ఏఓ పాపిరెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు గిరీశ్ తనిఖీలు చేపట్టారు. సదరు రైతు ఇంటికి వెవిచారించగా బయో ఉత్పత్తులకు సంబంధించి ఎలాంటి అనుమతులు కానీ, లైసెన్సు లేకుండా వివిధ పేర్లతో అమ్మకాలు సాగిస్తున్న బయో ఉత్పత్తుల మందులను రెవెన్యూ, పోలీసు వారి సహకారంతో స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాటి విలువ సుమారు రూ.6.31 లక్షలు ఉంటుం దన్నారు. వాటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. దాదాపు తొమ్మిది రకాల బయో ఉత్పత్తులను విశ్లేషన కోసం నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. విక్రయదారుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

సంపు నిర్మాణానికి భూమిపూజ

చెట్నహళ్ళి(మంత్రాలయం), డిసెంబర్ 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో నూతన తాగునీటి సంపు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బెస్త ఆంజనేయులు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆగస్టు 20వ తారీఖున ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో గ్రామ ప్రజలు గ్రామంలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నట్లు ఎంవెల్ఏ దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని ఎ ంఎల్ఏ హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన సంపును నిర్మించడానికి భూమిపూజ,చేసి పనులు ప్రారంభించారు. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు గ్రామ ప్రజలు ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చిన్న రంగమ్మ, మాజీ సర్పంచ్ అల్లింగప్ప, నాయకులు వెంకటేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లన్నకు సోమవారపు సేవలు

శ్రీశైలంప్రాజెక్టు, డిసేంబర్12, ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా్వమిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ ఈఓ ఎస్.లవన్న, అదికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోనా్నరు.

డ్రైనేజిలు,రోడ్లను పునర్: నిర్మాంచాలి

శ్రీశైలంప్రాజేక్టు, డిసేంబర్12, ప్రభాతవార్త : సుండిపేంటలో నూతన పైప్‌లైన్ల నిర్మాణం పేరిట ద్వంసం చేస్తున్న డ్రైనిజిలను, రోడ్ల మర మత్తు పనులను తక్షణమే సంబందింత గుత్తే దారుడు పునర్ నిర్మించాలని నంద్యాల జిల్లా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు, శ్రీశైలం మండలం ఆధ్యక్షులు డి.నాగరాజు సోమవారంనాడు పేర్కన్నారు. కాలనీలో ప్రదాన రహదారులైన హైదరబాద్ మార్గంలో రోడ్డు మార్గాలను ద్వంసం చేసి ఎటువంటి మరమత్తు పనులను నిర్వహించకుండా పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయాని చెప్పారు. నిత్యం ఆదే రహదారి గుండా శ్రీశైలక్షేత్రం దర్శనార్థం ఆదిక సంఖ్యాలో వాహనాలు వస్తుంటాయని ఇప్పటికే ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేసారు. పైప్‌లైన్ నిర్మాణ పనుల గుత్తేదారుడు తమ ఇష్టా రాజ్యం అన్నట్లుగా కాలనీలో డ్రైనేజి కాలువను కూడా ద్వంసం చేస్తుండడంతో మురుగు నీరు ఎటుపోక దోమల బెడదతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. పనుల పర్యవేక్షించాల్సిన ఆర్‌డబ్ల్యూఎస్ అదికారులు కూడా తమకు ఏమిపటనట్లు వ్యవహరించడం సరికాదని చెప్పారు. కాలనీలో మరమత్తు పనులను అదికారులు చోరవచూపి పరిస్కారం చేయకపోతే దర్నా కార్యక్రమం చేసేందుకు కూడా వేనుకాడబోమని చెప్పారు.

భారీగా అక్రమ మద్యం పట్టివేత.. ముగ్గురు నిందుతులు ఆరెస్ట్

- పదే పదే పట్టుబడితే పిడియాక్టు తప్పదు..సెబ్ సిఐ జయరాం నాయుడు

నిందుతులను ఆరెస్ట్ చేసిన సెబ్ సిఐ జయరాం నాయుడు

ఎమ్మిగనూరు క్రైం డిసెంబర్12 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక సెబ్ స్టేషన్ పరిధిలోని కర్నూలు జిల్లా జాయింట్ డైరెక్టర్, స్పెషల్ ఎనో ఫర్స్‌మెంట్ బ్యూరో కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు సెబ్ సిఐ జయరాం నాయుడు అధ్వర్యంలో మంత్రాలయం మండలం మాధవరం చెక్ పోస్ట్ దగ్గర వాహనాలు తనిఖీలు చెయ్యగా టాటా ఇండిగో కారులో కర్ణాటక మద్యం 30 బాక్సులు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి వారిని ఆరెస్ట్ చేసి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 90ఎంఎల్ కు సంబంధించి దాదాపు 2880 టెట్రా ఫ్యాకెట్లు స్వాధీనం చేసుకొని మంత్రాలయం మండలం, రచ్చుమర్రి గ్రామానికి చెందిన పి.లక్ష్మయ్య, ఏ.శివ శంకర్, కె ఉరుకుందు అలియాస్ సాంబాలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ సోమశేఖర్ రావు, మాధవరం చెక్ పోస్ట్ చంద్రమోహన్, హెడ్‌కానిస్టేబుల్ చంద్రమౌళి, రబ్బాని, గోపాల్, లింగ ప్రసాద్, కానిస్టేబుల్ నరసింహరెడ్డి, రాధమ్మ, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

-పదే పదే పట్టుబడితే పిడియాక్టు తప్పదు..!

ఎమ్మిగనూరు నియోజక వర్గంలో అక్రమంగా మద్యం సరఫరా చేసినా, బెల్టుషాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో జయరాం నాయుడు హెచ్చరిక జారీ చేశారు. ఎవరైనా అక్రమం మద్యం రవాణా చేసినా, బెల్టుషాపులు నిర్వహించి విక్రయాలు చేస్తే కఠిన చట్టాలు అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. నాన్ బెయిలబుల్ కేసులతో పాటు పదే పదే మద్యం అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే ఎనిమిదేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టాలను సవరించారని తెలిపారు. కావున గతంలో అక్రమ మద్యంలో పట్టుబడిన వ్యక్తులు మరలా అక్రమ మద్యం జోలికి వెళ్లకుండా తీరు మార్చుకొవాలని, లేనిపక్షంలో జిల్లా జాయింట్ డైరెక్టర్, స్పెషల్ ఎన్ఫోర్స్

వార్తకు స్పందన ప్రభుత్వ భూములు అమ్మడం, కొనడం నిషిద్ధం ; ఆర్డీఓ

. మాట్లాడుతున్న ఆర్‌డీఓ దాసు

మిడుతూరు, డిశంబర్12, ప్రభాతవార్త ; ప్రభుత్వ భూములు పీఓటీ 1977 యాక్ట్ కింద అమ్మడం కొనడం నిషిద్ధమని నేరమని అలాంటి చర్యలకు పాల్పడితే జైలు శిక్ష, జరిమానా విధిస్తారని ఆత్మకూరు ఆర్‌డీఓ దాసు హెచ్చరించారు. గత సోమవారం వార్త దినపత్రికలో 'పేదల భూములపై వాలుతున్న గద్దలు' అనే వార్త కథనం ప్రచురిత మయ్యింది. దీనికి స్పందించిన ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరైనా క్రయ విక్రయాలు చేయరాదన్నారు. అలా చేసి నష్టపోరాదని, దళారులను నమ్మి మోసపోరాద న్నారు. అలాగే ఈ పొలాలు 22ఏ నిషిద్ధ జాబితాలో ఉన్నం దున ఇవి రిజిస్టర్ కావని, అన్యాక్రాంతమైనవని, ప్రభుత్వ భూమిగా గుర్తించబడతాయన్నారు. రెవెన్యూ అధికారుల అనుమత లేకుండా చెప్పే మాటలను ఎవరూ నమ్మరాదని ఆర్డీఓ సూచించారు.

గడివేములలో పందుల బెడదపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



జిలా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

గడివేముల, డిశంబర్12, ప్రభాతవార్త ; గడివేముల రైతులు గత కొద్ది రోజులుగా పందుల బెడదతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పందుల బెడద గురించి చాలామార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, పంట పొలాల్లో పందుల బెడద తప్పకపోవడంతో సోమవారం నాడు రైతులందరూ ఏకమై జిల్లా ఉన్నతాధికారికి వినతి పత్రం అందజేసి పందుల బెడద తగ్గించమని తమ గోడును విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్‌జిలానీసామూన్ డీపీఓను పిలిచి సమస్యపై యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఇవ్వాలని, సమస్యను వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్‌రెడ్డి, మహ్మద్‌సలేహా, రాయచూరు మధు, శివరామిరెడ్డి, బర్రెగుడ్డు ఉసేని, చాంద్‌బాషా, చిన్న హుసేని, సుధాకర్‌రెడ్డి, బాల ఉసేని తదితరులు పాల్గొన్నారు.

భూమి కుంభకోణాల్లో సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

జిల్లా కలెక్టరుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

నంద్యాల హాస్పటల్, డిసెంబరు 12, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా పాణ్యం మండలం పినా న్నపురం గ్రామంలో గ్రీన్‌కో సంస్థ భూముల కొనుగోలు వ్యవహారంలో 161 ఎకరాలు పొలాన్ని కాజేయడానికి నకిలీ రబ్బరుస్టాంపులు తయారుచేసి, రికార్డులు తారుమారు చేసి రూ.20 కోట్ల అవినీతి వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శిరంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఈ వ్యవహారంపై జిలా ్ల కలెక్టరు వినతిపత్రాన్ని అందజేశారు. అధికారులు తప్పుచేశారన్నారు. కేవలం ఉద్యోగులను బాధ్యులుగా చేసి అధికారపార్టీ నాయకుల అండదండలతోనే ఈ వ్యవహారం నడిచిందన్నారు. ఇందులో ఆర్డీఓ పాత్ర కూడ ఉందని అన్‌లైన్ చేయడంలో ఒకరినొకరు సహకరించుకున్నారని ఆరోపించారు. ఈలాంటి భూస్కాంలు, దందాలపై సిపిఐ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు. గ్రీన్‌కో సంస్థ ద్వారా డబ్బులు డ్రా చేశారన్నారు. అందుకోసం గ్రామంలో ఏవరు రైతులు ప్రశ్నించకుండాపోలీస్ పికెట్ పెట్టి ఏవరు వెళ్లకుండా భయ బ్రాంతులకు గురిచేసి ఇంత పెద్ద ఎత్తున స్కాంకు పాల్పడ్డారని తెలిపారు. సమావేశంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారన్నారు.

ప్రతి పేదవారికి పక్కా గృహం ఉండాలి

- నాణ్యతతో జగనన్న కాలనీ ఇళ్లు.

- గృహ నిర్మాణాలకు ఎంఎల్ఎ భూమి పూజ..

కోసిగి, డిసెంబరు 12, ప్రభాతవార్త : అర్హులైన ప్రతి పేదవారికి పక్కా స్థలంతో పాటు పక్క గృహం ఉండాలన్నదే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీలలో పేదవారికి స్థలాలు ఇవ్వడంతో పాటు నాణ్యతతో కూడిన గృహ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి అన్నారు.. సోమవారం గృహ నిర్మాణశాఖ డీఈ కృష్ణయ్య ఆధ్వర్యంలో, మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి కోసిగి సమీపంలోని జగనన్న కాలనీలో థర్డ్ పార్టీ నిర్మింప తలపెట్టిన గృహ నిర్మాణాలకు ఎంఎల్ఎ భూమి పూజ చేసారు..ఈ సందర్భంగా ఎంపీపీ లవకుశ ఈరన్న, మేజరు సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మలతో కలసి ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి జగనన్న కాలనీని సందర్శించి నిర్మాణాలకు పూజలను నిర్వహించారు.. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ స్థలాలు తీసుకున్న ప్రతి ఒక్క లబ్దిదారుడు ఇంటిని నర్మించుకునేందుకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంతో ముందుకు రావాల్సి ఉంటుందన్నారు.. అయితే గృహాలను నిర్మించుకునేందుకు వీలుకానీ వారికి థర్డ్‌పార్టీ వారితో గృహాలను నిర్మించడం జరుగుతుందన్నారు.. ఈ ఇళ్లను నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. లక్ష 80 వేలును అందిస్తుందని, అయితే వాటితో కట్టుకోవాలంటే లబ్దిదారులు ఇబ్బందులు పడుతారని దీంతో ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతోనే గృమాలను నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు..ముఖ్యంగా ఈ గృహాలను నిర్మిచుకునేందుకు

గృహ నిర్మాణాలకు భూమిపూజ చేస్తున్న ఎంఎల్ఎ

మొదటి దశలో సుమారు 464 మంది లబ్దిదారులు ముందుకు రావడంతో వారికి గృహాల నిర్మాణ పనులు ప్రారంభినట్లు తెలిపారు.. లబ్దిదారులు ఎటువంటి అపోహాలు నమ్మవద్దని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం చేపడుతుందని తెలిపారు.. లబ్దిదారులు ఇల్ల నిర్మాణం గురించి ఏ అనుమానం ఉన్నా నిర్మాణ పనులు చూసుకో వచ్చని సూచించారు..ఈ కార్యక్రమంలో హౌసంగ్ ఇంజనీరు షేక్షావలి, నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు సభ్యులు బుళ్లీ నరసిం హులు, జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, పందికోన నాగేష్, కాంట్రాక్టర్ బసిరెడ్డి, రాజేష్, అగసనూరు మాజీ సర్పంచ్ ఆకాశరెడ్డి, కొరివి నాగరాజు, పాల్గొన్నారు..

గడప గడపకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం - ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారరెడ్డి

పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

దొర్నిపాడు,డిసెంబర్12,ప్రభాతవార్త: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి గ్రామంలోని పేద,మధ్య తరగతి కుటుంబాలను సందర్శించి జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు ఎంతవరకు ప్రజల దరికి చేరాయని అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా అర్హత కలిగి సంక్షేమ పథకాలు అందనివారు వెంటనే మండల అభివృద్ధి అధికారి దగ్గరికి వెళ్లి దరఖాస్తులు అందజేయాలని అలా కాని పక్షంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో మీ దరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు.అంతేకాకుండా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో గ్రామ సర్పంచ్,ప్రజలను అడిగి తెలుసుకుని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తక్షణమే వచ్చి నియోజకవర్గ కేంద్రమైన ఆళ్లగడ్డలో తమను కలవవచ్చునని ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎసా ్సర్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా అది పరిష్కరించడానికి ఎమ్మెల్యేగా మీ ముందుంటామని ఎమ్మెల్యే బ్రిజేంద్రారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి,జెడ్పీటీసీ పైడియాల శకుంతలమ్మ,ఎంపిడివో నాగఅనసూయ,మండలస్థాయి అధికారులు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కడప ఉక్కు పరిశ్రమ నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలి

కడప ఉక్కు పరిశ్రమ కోసం అందోళన చేస్తు న్న ప్రజాసంఘాల నాయకులు

కర్నూలు విద్య, డిసెంబరు 12, ప్రభాతవార్తః కడప ఉక్కు పరిశ్రమను నిర్మించి యువతకు ఉపాధి కల్పించేవిధంగా ప్రభుత్వం కృషిచేయాలని డిమాండ్ చేస్తు కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు విద్యార్థి, యువజన ప్రజాసంఘాల అధ్వర్యంలో అందోళన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ సోమన్న, శ్రీరాములు గౌడ్, ఎఐవైఎఫ్ కారుమంచి శ్రీనివాసులు, సీమ కృష్ణ, ఆర్వీపిఎస్ రవికుమార్, టిఎస్ఎస్ఎఫ్ ప్రవీణ్ డిఎస్ఎఫ్ మహేంద్ర, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్‌లు పాల్గొని మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ గత 15 సంవత ్సరాలుగా శంఖుస్థాపన చేసి వదిలేస్తున్నారని గతంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి, నారాచంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి అందరు పునాదివేసిన వారేనని కానీ ఏవరు నిరా ్మణం వైపు అడుగులు వేయలేదని కేవలం ఎన్నికల ప్రచారంలో మాత్రమే ఉపయోగించుకునే అయుదంగా మారిందని వారు తెలిపారు. విశాఖ ఉక్కు కోసం గతంలో ఏవిధంగా బలిదానాలతో సాధించుకున్నామో ఆవిధంగా కడప ఉక్కు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం విస్తృతంచేసి కడప ఉక్కును సాధించుకుంటామని ప్రజలను చైతన్యం చేసి అధికారంలోకి వచ్చిన వారు కేవలం పునాదిరాళ్ళకే పరిమితం చేయడం వ్యతిరేకిస్తున్నామన్నారు. సీమ గర్జన పేరుతో రాయలసీమ సమస్యలను ప్రస్తావించకుండా ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు శరత్‌కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామి, బన్ని, చంటి మోహన్, ఆశోక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌డివిజన్ పరిధిలో 10 బ్లాక్ స్పాట్స్ గుర్తించాం

- జిల్లాలో 1.84 లక్షల చలానాలు పెండింగ్‌లో ఉన్నాయి

నంద్యాల, డిసెంబరు 12, ప్రభాతవార్తః గత వారం రోజులుగా నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున ్నట్లు ట్రాఫిక్ సిఐ నరేష్‌బాబు తెలిపారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తీసుకున్న చర్యలకనుగుణంగా ట్రాఫిక్ నిబందనలు అమలు పకడ ్బందిగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేనివారిపై 148 కేసులు, హెలే ్మంట్ లేనివారిపై 154 కేసులు, మైనర్లపై 12 కేసులు, వన్‌వేలో రాంగ్‌రూట్‌లో వెళ్లెవారిపై 46 కేసులు,మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై 108 కేసులు, రికార్డులు లేకుండ నడిపిన వారిపై 74 కేసులు, సీట్‌బెల్టులేకుండా కారునడిపిన వారిపై 12, త్రీబుల్ రైడింగ్‌పై 175, రాంగ్‌పార్కింగ్ చేసిన వాహనాలపై 366 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై 39 కేసులు, ఓవర్‌లోడ్ వెళ్లె వాహనాలపై 3 కేసులు, నంబరు ప్లేట్‌లేని వాహనాలపై 17 కేసులు నమోదుచేశారు. సబ్‌డివిజన్ పరిధిలో 10 బ్లా ్క స్పాట్స్ గుర్తించామనా ్నరు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, సూచనలు పాటిస్తు ఇతరులకు ఇబ్బంది కలుగకుండా గమా ్యలకు చేరాలని డిఎస్పీ కోరారు. రోడ్డు ప్రమాదాలు, రహదారిపై ఇబ్బందులు కలిగినా డయల్ 100 నంబరుకు సమాచారం అందించాలని కోరారు.

కోడిగుడ్ల నాణ్యతపై అధికారులు పరిశీలించండి

- లోపభూయిష్టంగా ఉన్నాయన్న అరోపణలు : జిల్లా కలెక్టరు

నంద్యాల విద్య, డిసెంబరు 12, ప్రభా తవార్తః ప్రభు త్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న కోడిగుడ్ల నాణ్యతలో లోపభూయిష్టంగా ఉందన్న అరోపణలు అధికమయ్యాయి. వీటిని తినడం ద్వారా విద్యార్థులు, చిన్నారులు అనారోగ్యపా లవుతు న్నారన్న అరోపణల మేరకు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ థర్డ్‌పార్టీతో విచారణ జరపాలని కలెక్టరు అదేశించారు. జిల్లాలోని 29 మండలాల్లో ఉన్న పాఠశాలలను అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీలు చేయాలన్నారు. ఎంపిడిఓ, ఇఓపిఆర్‌డి, తహశీల్దార్, ఐకెపి ఎపిఎంలు బృందా లుగా ఏర్పాటు అయి అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణి చేసిన కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించి నివేదిక అందించాలని అదేశించారు. ప్రతి అధికారి రెండు ప్రభుత ్వ పాఠశాలలను, రెండు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఈనెల 13 నుంచి 16వ తేది వరకు ప్రతి అధికారి తనిఖీలు చేసి నివేదికలను పోటోలతో సహా ఈనెల 16వ తేది సాయంత్రం లోగ డిఎల్‌డిఓ ఆఫీసులో అందజేయాలని కలెక్ట రు అదేశించారు. తప్పుడు నివేదికలు అందిజేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించ్చారు. గ్రౌండ్ లెవెల్‌లో సరైన సమాచారాన్ని అందించాలని ఆయన సూచించారు. మాంధూస్ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి: - జిల్లా కలెక్టరుః బంగాళఖాతంలో ఏర్పడి మాంధూస్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. పాతమిద్దెలు, గోడలు కూలిపోవడం,చెట్ల నేలకొరగడం, విద్యుత్ స్థంబాలు, కరెంటు తీగలు, తెగిపోయిన ప్రదేశాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాన్‌ప్రభావిత ప్రాంతాల్లో ప్రతే ్యక దృష్టిసారించి జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు చర్యలు తీసుకోవాలని అదేశించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితు లను గమనిస్తు అవసరమైన తక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్దంగా ఉండాలని అధికారులను అదేశించారు. ఏమైనా సమస్యలుంటే తహశీల్దా ర్‌లను, రెవిన్యూ అధికారులను సంప్రదించాలని ఆయన అదేశించారు.

ప్రజల పై పెనుభారం మోపుతున్న వైసీపీ ప్రభుత్వం

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న కె.ఇ.శ్యాంబాబు

పత్తికొండ,డిసెంబర్12,ప్రభాతవార్త: వైసీపీ ప్రభుత్వం ప్రజల పై పన్నుల రూపంలో పెనుభారం మోపుతుందని,ప్రజలకు ఇచ్చేది గోరంత దోచుకునేది కొండంతని పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కె.ఇ.శ్యాంబాబు అన్నారు.సోమవారం ప్రజా సమస్యలను అడిగి తెలుసుకునేందుకు పత్తికొండ పట్టణం 1వ వార్డులో బుడగజంగాల కాలనీ(గాంధీనగర్)లో కె.ఇ.శ్యాంబాబు ఇంటింటికి వెళ్లారు.ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వద్దకు వెళ్లి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాల కాలంలో ఎక్కడైన అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు.నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల పై పెనుభారం మోపుతుందని ఆయన ఆరోపించారు.పట్టణంలో ప్రధాన రహదారులు గుంతలు పడి ఉండడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా రోడ్లు మరమ్మతులు చేపట్టకపోవడం దారుమణమన్నారు.పట్టణంలో రోడ్లు గుంతలు పడి ఉంటుందని ఊరిబయట మాత్రం రోడ్డు ఒంపులేని దగ్గర స్పీడ్‌బ్రేకర్లు వేపిస్తున్నారని ఇదేం ఖర్మ అన్నారు.అదే అధికారులకు పట్టణంలో మేజర్ అండ్ మైనర్ గుంతలను పూడ్చివేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.ఎక్కడపడితే అక్కడ డ్రైనేజీ,రోడ్లు,వీధిలైట్లు సక్రమంగా లేవని ఆయన ఆరోపించారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన అన్నారు.50 ఇళ్లకు ఒక వలంటరీని ఏర్పాటుచేసి ఆ వలంటరీ ద్వారా పట్టణంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు వేయడంలేదు కాని వలంటరీలకు మాత్రం 1వ తేదినే జీతాలు వేస్తున్నారన్నారు.ఏళ్ల తరబడి చదివి ఉద్యోగాలు సంపాదించుకుంటే వారికి సరైన సమయంలో జీతాలు లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నరన్నారు.ఏపీ ప్రభుత్వానికి ఆర్‌బీఐ నుండి రుణం తీసుకునే అవకాశం లేదన్నారు.ఈనెలాఖరు వరకు ఉద్యో గులకు జీతాలు చెల్లిస్తుందో లేదోనన్న ఆందోళన ఉద్యోగుల్లో నెలకొం దన్నారు.వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,టీడీపీ నాయకులు అశోక్ కుమార్, తిరుపాల్,సుధాకర్, ఉరుకుందు,ఎరుకలి శ్రీను పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు

ఆదోనిలీగల్, డిశంబర్12, ప్రభాతవార్త ; జిల్లా పశ్చిమ ప్రాంతం అన్నీ విధాలా అభివృద్ధికి నోచుకోక అనేక మంది బతుకు కోసం వలసబాట పడుతున్నారని, ఇలాంటి వెనకబడ్డ ప్రాంతాల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థలు నెలకొల్పి ఫ్యాక్టరీలు ఏర్పాటు అయినప్పుడే యువతకు ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తన అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే ఏకంద్రంలో మోడీ సర్కాల్‌కు విన్నవించి విద్య, ఉద్యోగ, ఉపాధి అవకావాల కోసం కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరు తెలిపారు. సోమవారం ఆదోని డివిజన్‌లోని ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరులో రాఘవేంద్ర పర్యటించారు. బీజేపీ కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, నాయకులు ప్రకాష్‌జైన్, న్యాయవాదులు సావిత్రి, లోకేష్, భగత్‌లతో కలిసి సబ్ కలెక్టర్‌ను, బార్ మెంబర్స్, స్నేహితులు శ్రేయోభిలాషులను కలుసుకున్నారు. అనంతరం ఆలూరు, ఎమ్మిగనూరులో బార్ అసోసియేషన్ సభ్యులను కలుసున్నారు. ఆయా నియోజకవర్గాల సమస్యలపై ఈ సందర్భంగా కొందరితో ముఖాముఖికి చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాయలసీమ వాసుల బాధలు, కష్టాలు ఏమిటి, ఇత్యాది ప్రధాన సమస్లయపై ఎలా ఫోకస్ పెట్టాలి అనే అంశాలపై మేధావులు వక్తలతో మాట్లాడారు. దేశంలో మోడీ పాలనకు ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. గుజరాత్ ఎన్నికల్లో బీజేపీ వరుసగా ఏడుసార్లు విజయకేతనం ఎగరవేయడం మోడీ పాలన దక్షతకు అద్దం పడుతుందన్నారు. ఉత్సాహవంతుడైన యువడిగా పార్టీపై ఉన్న అభిమానంతో ఎమ్మెల్సీగా నిలబడ్డానని రాయలసీమలోని ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజా సేవలో తనవంతు కష్టపడతానని చెప్పారు. అలాగే సీనియర్ నాయకులు ప్రకాష్‌జైన్, విట్టా రమేష్, సావిత్రిలు మాట్లాడుతూ అన్ని రంగాల్ల దేశం అభివృద్ధి పథంలో వెళ్తుందని, మోడీ సమర్థత కారణంగా నేడు జీ20కి భారత్ అధ్యక్షత వహిస్తుందన్నారు. బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని పట్టభద్రుల ఓటర్లకు వారు విజ ఒప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు,పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా వుండాలి'

కొలిమిగుండ్ల, డిసెంబరు 12, ప్రభాతవార్త : ప్రస్తుతం మాండూస్ తుఫాన్ విజృంభిస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా వుండాలని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ పెర్కొన్నారు. సోమవారం మండలంలోని పెట్నికోట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తుఫాన్ వల్ల పంట నష్టం జరిగితే వెంటనే మీ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో తెలియజేయాలని కోరారు. తుఫాన్ తీవ్రతను ఎదుర్కోవడానికి రైతులు చేప ట్టాల్సిన చర్యలపై వివరించారు. పంట పొలాల్లో నీరు నిల్వ వుండకుండా చూసుకోవాలని, పూత పిందె రాలి పోకుండా మందులు పిచికారి చేయాని సూచించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో వున్న గ్రామ వ్యవసాయ సహాకుల సూచనలు, సలహాలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నకిలి ట్రేస్‌ర్ వేలుగులోకి పట్టుకోన్న ఏఓ

ఎమ్మిగనూరు. డిసెంబర్12 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని ఖిబులా క్వాటర్స్ సమీపంలోని పవన్ పర్టిలైజర్స్‌లో నకిలి ట్రేస్ ర్‌ను అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు ఏఓ మహేశ్వరరెడ్డి తనీఖీలు చేయగా వాటిని పట్టుకోన్నట్లు తెలిపారు. ఈసంద ర్భంగా ఏఓ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ నకిలి ట్రేస్‌రును తక్కువ ధరకు కోనుగోలు చేసి వాటిని అధిక ధరకు రైతులకు అమ్ముతున్నా రని అందువల్ల పవన్ పర్టిలైజర్స్ యజమాని దుకాణం క్లోస్ చేసుకోని వేళ్లినట్లు తెలిపారు. దాదాపు రూ 27825గల నకిలి వాటిని స్వాధీనం చేసుకోన్నామని తెలిపారు. రైతులకు నకిలి మందులను అమ్మకాలు జరిపినా వారిపై తీవ్రచర్యలు తీసుకోవడం జరుగుతుందన్న ఏఓ తెలిపారు.

సిబ్బంది క్రమశిక్షణతోనే ఆర్టీసి ముందంజ -ఎమ్మేల్యే ఆర్థర్

బస్సు డ్రైవింగ్ చేస్తున్న ఎమ్మేల్యే

నందికొట్కూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త: సిబ్బంది క్రమశిక్షణతోనే ఆర్టీసి లాభాల బాటలో ముందంజలో ఉంటుందని నియోజకవర్గం ఎమ్మేల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. సోమవారం ఆర్టీసి డిపోలో నందికొట్కూరు నుండి కర్నూలుకు నూతనంగా ఏర్పాటు చేసిన బస్ సర్వీసును ఎమ్మేల్యే పూజలు చేసి బస్సును బస్టాండు వరకు నడిపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రయాణికుల మన్ననలు పొందాలంటే బస్సు సర్వీసులు నడపడంలో సమయపాలన, పరిశుభ్రత అత్యంత అవసరమని, సిబ్బంది సంయుక్తంగా పని చేసి డిపోను జిల్లాలో ప్రధమ స్థానంలో ఉంచాలని ఆయన తెలిపారు. డిపో మేనేజర్ నాగేశ్వరరావు డిపోలో బస్సుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు. గత రెండు నెలల క్రితం భక్తు లకు అనుకూలంగా ఉండేందుకు తిరుపతి సర్వీసును అలాగే ఇటీవలే నూత నంగా రెండు సర్వీసులను కూడ ప్రారంభించడం జరిగిందని ఎమ్మేల్యే తెలి పారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాగేశ్వరరావు, రాష్ట్ర ఉర్దు అకాడ మీ డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, సింగిల్ విండో చైర్మన్ సగినేల ఉశేనయ్య, కౌన్సిలర్లు జాకీర్‌హుశ్నేన్, ధర్మారెడ్డి, ఆర్టీసి సి.ఐ.సరోజమ్మ, యం.యఫ్. ప్రమీలరాణి, సిబ్బంది వై.డి.ఆర్.స్వామి, గౌడు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

వైసిపి అధికారములోకి రావడమే ఈ రాష్ట్రం చేసుకున్న కర్మ- బిసి

పొటి ్టపాడు(కోవెలకుంట్ల),డిశంబరు 12,ప్రభాతవార్త : పాడిపంటలతో, పచ్చని పొలాల్లో పసిడిపంటలతో నిత్యము పసిడి పంటలతో ఉండే ఎపికి వైసిపి పార్టి అదికారములోకి రావడమే ఈ రాష్ట్రం,ప్రజలకు చేసుకున్న కర్మని మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి అరోపించారు. తెలుగు దేశం పార్టి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అద